# టింబక్టు వద్ద ఏర్పాటైన వికల్ప సంగమం

## అక్టోబర్ 17-19, 2014

## నివేదిక

వికల్పసంగమం ప్రత్యామ్నాయాల సమ్మేళనం)ను ఏర్పాటుచేయడానికి, నేడు ప్రబలంగా విస్తరించివున్న న్యాయబద్ధంకాని మరియు అస్థిరమైన ఆర్ధిక, రాజకీయ వ్యవస్థల స్వరూపాన్ని కలసికట్టుగా సవాలు చేయాలన్న ఆలోచనే మూలం. వ్యక్తులుగా, సంఘాలుగా ప్రత్యామ్నాయాల అభివృద్ధికి వేరు వేరు చోట్ల వేరు వేరు ప్రయత్నాలను చేస్తున్న వారందరినీ కలిపి ఒక వేదిక మీదకు తేవడం, వారి అనుభవాలను పరస్పరం పంచుకొని, అర్ధవంతమైన ప్రత్యామ్నాయల రూపకల్పన దిశగా వారందరిని నడిపించడమే ఈ సంగమం ప్రధాన ఉద్దేశ్యం.

చుట్టూ ఒక ఆహ్లాదకరమైన వాతావరణం, అద్భుతంగా పునరుద్ధరించబడిన ప్రకృతి సౌందర్యం, ఉన్నతమైన సంస్కృతి, సంప్రదాయాల మధ్య ఒక సజీవ చిత్రంగా అలరారే **టింబక్టు కలెక్టివ్** ఆధిత్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటి సంగమం సమావేశం ఏర్పాటైంది. 'టింబక్టు' పేరు వెనుక ఒక ఆకర్షణీయమైన కథ దాగివుంది. అది ఈ సంగమం అసాధారణ స్ఫూర్తికి ప్రేరణగా జత కలిసింది. అదేవిధంగా ఈ ప్రాంతం ఇక్కడి పరిసరాలు ఈ సంగమం ఆశయాలతో మమేకమై దీనికి మరింత సోభానిచ్చాయని చెప్పవచ్చు.

అక్టోబర్,17 - 19 తేదీల మధ్య జరిగిన సంగమం, స్ఫూర్తిదాయకమైన ఎన్నో కథలతో, మదిలో మరెన్నో ఆలోచనల తుఫాను రేపే చర్చోపచర్చలు, గేయాలు, నృత్యాలతో పాటు, స్థానికంగా పండించిన సేంద్రియ దినుసులతో చేసిన వంటకాలతో నోరూరించే విందు భోజనాలు ఒక ప్రత్యేక అనుభూతిగా అలరారింది.

### కన్నుల పండుగైన సాంస్కృతిక, దృశ్యరూపకాలు

స్ఫూర్తిగోలిపే ఏర్పట్లే కాకుండా, ఎన్నో సాంస్కృతిక మరియు దృశ్య కళా రూపాల ప్రదర్శనలతో సంగమం చర్చలకు ఒక సృజనాత్మకమైన పండుగ వాతావరణాన్ని కల్పించింది టింబక్టు కలెక్టివ్. ప్రతి సెషన్ ప్రారంభానికి ముందు తెలుగు జానపద గీతాల ఆలాపన, ప్రత్యామ్నాయాల భావనపై అర్ధమంతమైన, లోతైన

చర్చల్లోకి దిగడానికి నిజంగా సంగీతపరమైన ఒక ఆహ్వానాన్ని పలికాయని చెప్పవచ్చు. కేవలం ఒక ‘డప్పు’ సాయంతో స్థానిక స్త్రీ, పురుషులు లయబద్ధంగా ఆలపించిన సుమధుర గీతాలలో కొన్ని అలౌకికమైన ప్రకృతి, గ్రామీణ జీవన అందాల ప్రాశస్థ్యాన్ని తెలిపితే, మరికొన్ని అందరిలో విప్లవాత్మక స్ఫూర్తిని నింపాయి. రెండవ రోజు సంగమం ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శన నిజంగానే ఒక పండుగలా వుంది. ప్రక్క గ్రామం నుండి వచ్చిన చిన్న పిల్లలు అపరిమిత శక్తిసామర్థ్యాలతో ప్రదర్శించిన నృత్యకేళికి ప్రతిఒక్కరూ మంత్రముగ్ధులయ్యారు. పురుష జానపదులు చూపిన ప్రదర్శన ప్రేక్షకులను నిశ్చేష్టులను చేసింది. అలాగే ప్రతిఒక్కరూ ఉత్సాహంతో, హుషారుగా దానిలో పాల్గొనేలా చేసింది.



ప్రత్యామ్నాయాల ప్రారంభ ప్రయత్నాల (ఇనీషియేటివ్స్) పై ఒక ప్రదర్శన కూడా ఏర్పాటు చేయబడింది. ఈ ప్రదర్శన ‘థీమేటికల్లీ’ (అంశాలవారిగా) ఏర్పాటైంది. మొదటి పేనల్(బృందం) ప్రత్యామ్నాయాల ప్రదర్శన అనే భావనపైన దీన్ని ఏర్పాటుచేస్తే, అ తరువాతి బృందాలు వరుసగా జీవనోపాధులు, ఆహారం మరియు వ్యవసాయం, మహిళా సాధికారత, వాతావరణం, పర్యావరణాలకు చెందిన ప్రారంభ ప్రాయత్నాల (ఇనీషియేటివ్స్) ను ప్రదర్శించాయి. చివరిగా నగర కార్యక్రమాలు ప్రదర్శించబడ్డాయి. కచ్ఛ్(kachchh)నుండి ఒక పేనల్ ఆహారం మరియు వ్యవసాయానికి సంబధించిన అంశాలను ప్రదర్శించింది. వీరు స్వచ్ఛందంగా సేంద్రియ వ్యవసాయానికి మారిన వ్యవసాయదారులు. మొత్తం 13 రకాల కార్యక్రమాలు (ఇనీషియేటివ్స్) ఇక్కడ ప్రాతినిధ్యం వహించాయి.  అవి: కచ్ఛ్ నుండి సాత్విక్ మరియు సంజీవన్, తమిళనాడు నుండి కుటుంబక్కం, కేరళ నుండి కుటుంబశ్రీ, జార్ఖండ్ నుండి జార్ క్రాఫ్ట్, ఉత్తరాఖండ్ లోని జర్దార్గావ్ (Jardhargaon)

నుండి సేంద్రీయ వ్యవసాయ కార్యక్రమాలు, ఆంధ్రప్రదేశ్ నుండి టింబక్టు మరియు డెక్కన్ డెవలప్మెంట్ సొసైటి (DDS), ఉత్తరాఖండ్ నుండి మాటి (Maati), మహారాష్ట్ర నుండి హైవరే బజార్, పూనే నుండి స్వచ్, చివరగా సి.ఇ.ఇ. నుండి పార్టిసిపేటరీ బడ్జెటింగ్ పై ఒక పోస్టర్. వస్తువులను ప్రదర్శించడానికి ఏర్పరచిన ప్రదర్శనా స్థలాన్ని (exhibition) వెదురు గడలకు తడికలను ముడివేసి నిర్మించారు.

కొంతమంది సభ్యులు ప్రదర్శనకు తమ వస్తుసామాగ్రితో వచ్చారు: రూరల్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటి(RIDS) మరియు త్రీ వీల్స్ యునైటెడ్ ఇండియా సర్వీసెస్ లిమిటెడ్ లు తమ పోస్టర్స్ ను, డెక్కన్ డెవలప్మెంట్ సొసైటి తమ పోస్టర్స్ తోపాటు కొన్ని రకాల విత్తనాలను ప్రదర్శించాయి. ఈ మూడు రోజులలో జరిగిన మరొక ఆసక్తికరమైన అంశం ఏమంటే, కొంతమంది ఎవరి బొమ్మలను వారే (self-portraits) చిత్రించుకొని ప్రదర్శించడం. వీరిలో చాలామంది సభ్యులు తమను గురించి తాము చాలా సృజనాత్మకంగా బొమ్మలు మరియు చిన్న చిన్న వ్రాతల్లో చక్కగా చెప్పుకొన్నారు.




**అనుభవాల పంపిణీ**

సాముదాయక అభివృద్ధి(కమ్యూనిటీ డెవలప్మెంట్), పర్యావరణం, హక్కుల ప్రాతిపదికపై సమస్యలు, ప్రత్యామ్నాయ రాజకీయాలు మరియు సామాజిక అభివృద్ధి వంటి వివిధ అంశాలు / సమస్యలపై పనిచేస్తున్న పౌర సంఘాలు (CSOs) 20కి పైగా దీనిలో పాల్గొన్నాయి (హాజరైన సభ్యుల జాబితా జతపరచబడింది). ఇది ప్రత్యామ్నయాలకు సంబంధించి కేవలం వివిధ భావనల(ఆలోచనల) సమ్మేళనం మాత్రమే కాదు, దేశంలోని

వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న సంస్థల సమాహారం. మొదటి రోజు సెషన్ లో ప్రధానంగా 'ప్రత్యామ్నాయం' (ఆల్టర్నేటివ్) నకు సంబంధించిన పని మీద దృష్టిపెట్టి, సభ్యులు తమ విభిన్న అనుభవాలను పంచుకొన్నారు. (వీటి సారాంశాన్ని అనుబంధంలో చూడవచ్చు)

*ప్రత్యామ్నాయ వ్యవసాయ పద్ధతులపై* ఒక విస్తృత స్థాయిలో సభ్యులు తమ అనుభవాలను పంచుకొన్నారు. బయటి నుండి ఎటువంటి ఆర్థిక సహాయసహకారాలు లేకుండా, కేవలం రైతులతో కలసి తన ప్రాంతంలో చేపట్టిన ఒక వాటర్ షెడ్ కార్యక్రమం గురించి ఉమాశంకరి వివరించారు. సేంద్రీయ వ్యవసాయం కోసం కొద్ది కొద్దిగా భూములను సమీకరించడం గురించి మహిళా సమాఖ్య తన అనుభవాలు పంచుకోగా, వాటర్ షెడ్ వ్యయంలో దొర్లిన భాధ్యతారాహిత్య సమస్యలను గురించి వాసన్ (WASSAN)కు చెందిన సవ్యసాచి ఎత్తిచూపారు. చిరుధాన్యాల సాగు అభివృద్ధిలో నిమగ్నమై వున్న ఎర్త్ 360 ప్రాజెక్టు గురించి దినేష్ చెప్పారు. ప్రత్యామ్నాయ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలు కీలక అంశంగా సంగీత (ఆర్గానిక్ స్టోర్ - రిస్టోర్) తన అభిప్రాయాలు వెలిబుచ్చారు. డెక్కన్ డెవలప్మెంట్ సొసైటి(డి.డి.ఎస్.) వారు విత్తనాల అమ్మకం, వినియోగదారులకు - ఉత్పత్తి(పంపిణీ)దారులకు మధ్య ఉండాల్సిన నమ్మకమైన సంబంధాల గురించి చెప్పారు. మహిళా సమాఖ్య కార్యక్రమం మరియు డి.డి.ఎస్. అనుభవాలు రెండింటిలోనూ మహిళలు సమున్నత ఆర్థిక స్వాలంబనను సాధించడంలో అధిక ప్రభావాన్ని చూపే లింగపరమైన(జెండర్) ప్రాబల్యం, అధికారస్వామ్యాల నిర్మూలనా ఆవశ్యకత కనిపించింది. సుజాత మరియు ఫర్హాన్ తాము గట్టిగా నమ్ముతున్న, పారదర్శక మరియు సుస్థిర మారకానికి ఎక్కువ అవకాశమున్న సేంద్రియ ఆహారపదార్థాల ఆన్ లైన్ మార్కెటింగ్ (అమ్మకం) అనే ఒక ప్రత్యామ్నాయ దృక్పథం గురించి వినిపించారు. వారు ఒక యూజర్ ఫ్రెండ్లీ (వినియోగదారునికి అనుకూలమైన) ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ ను ప్రవేశపెట్టారు. అలాగే జస్ట్ చేంజ్ నుండి స్టాన్(Stan) ఒక మంచి ఆసక్తికరమైన ఆలోచన  భాగస్వామ్య పెట్టుబడి (participative capital) ని గురించి పంచుకొన్నారు, ఇది పెట్టుబడి, ఉత్పత్తి మరియు వినియోగదారుల ఒక ఉమ్మడి మరియు భాగస్వామ్య వ్యవస్థను గూర్చి మాట్లాడుతుంది. ఎక్కడైతే ఒక కార్యక్రమాన్ని ఒక్కరే నిర్వహించలేరో, ఏకస్వామ్యానికి వీలులేదో అటువంటి మారక వ్యవస్థలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయగలదని మాట్లాడారు.

ఆమ్ ఆద్మీ పార్టీ నుండి కిరణ్ తన అనుభవం ద్వారా రాజకీయ ప్రత్యామ్నాయాల పాత్రను గూర్చి, రైతుల రాజకీయ హక్కుల పాత్రను గూర్చి ఉద్ఘాటించారు. రైతు సంఘాలతో పనిచేస్తున్న మరియు రైతుల కొరకు పనిచేస్తున్న రాజకీయ పార్టీలతో మమేకమవుతున్న, రైతు స్వరాజ్య వేదిక' రైతుల సమస్యలపైన

మాట్లాడగా, పోలవరం డ్యామ్ నిర్మాణ వ్యతిరేక ఉద్యమం నుండి వి.బి. చంద్రశేఖరన్ పోలవరం ముంపు సమస్యలపైన మాట్లాడారు.

సామాజిక మరియు పర్యావరణ సమస్యలపై పనిచేస్తున్న సంస్థలు కొన్ని ఇతర రకాల ప్రత్యామ్నాయ ప్రయత్నాలను గురించి తమ అనుభవాలు పంచుకొన్నాయి. అవి నిస్వార్ధ – పర్యావరణం, ఆరోగ్యం, సమాజ భాద్యతలపై పనిచేస్తున్న ఒక సంస్థ వికాస విద్యా వనమ్ – ప్రత్యామ్నాయ విద్యపై పనిచేస్తున్న ఒక పాఠశాల. పీపుల్స్ యాక్షన్ ఫర్ క్రియేటివ్ ఎడ్యుకేషన్ (PEACE) – బాలల మరియు మహిళల హక్కులపై పనిచేస్తున్న సంస్థ రూరల్ అండ్ ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ సొసైటి (REDS) మరియు ఆంధ్రప్రదేశ్ ఉమెన్ నెట్ వర్క్ – మానవ (మహిళల) అక్రమ రవాణా/వ్యాపారం మరియు బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా వున్న చట్టాల అమలుపై పనిచేస్తున్న వారు  బెంగుళూరు నగరంలోని వ్యర్ధ పదార్థాల నిర్వహణపై పనిచేస్తున్న హాసిరుదళ.

## గ్రూపు చర్చలు

సభ్యుల పరస్పర పరిచయాలు సెషన్ లోపలే కాకుండా బయట కూడా ఎక్కువ జరిగింది. అంటే విరామ సమయాల్లో అందరూ ఒకరి గురించి ఒకరు తెలుసుకునేలా కూడా ఇక్కడ ఏర్పాటు జరిగింది. సభ్యులు తమ అనుభవాలను పంచుకున్న అనంతరం, ఈ క్రింది అంశాలపైన చర్చించడానికి ఒక్కొక్కదానిపై ఒక్కొక్క గ్రూపు చొప్పున ఏర్పడ్డారు. అవి: గ్రామీణ ఆర్థిక వ్యవస్థల పునరుద్ధరణ / పునరుజ్జీవనం, ఆహార భద్రత, ప్రత్యామ్నాయ విద్య మరియు ప్రత్యామ్నాయ రాజకీయాలు.

*1)గ్రామీణ ఆర్థిక వ్యవస్థల పునరుద్ధరణ:* అందరూ గ్రామాలను వాస్తవాతీతంగానో లేక ఊహాలోకాల్లో ఊహించడమో అలాగే దాన్ని ఒక సజాతీయమైన విభాగంగా భావించడమో చేయరాదనే ఒక ఉమ్మడి అవగాహనకు వచ్చిన తరువాత చర్చలు ప్రారంభమయ్యాయి. గ్రామాలలో కూడా కొన్ని రకాల వివక్షతలు మరియు అసూయాద్వేషాలు ఈ వ్యవస్థ లోపలే చాలా లోతుగా పాతుకొనిపోయి ఉంటాయి. భారతదేశం మొత్తం మీద చూసినప్పుడు గ్రామ వ్యవస్థల పనితీరు చాలా భిన్నంగా ఉంటుంది. గ్రామాల గురించి మనకుండే ఒక సాధారణ అవగాహనకు పూర్తి భిన్నంగా ఆదివాసీ (గిరిజన) వ్యవస్థలు ఎలా వుంటాయనేదాన్ని స్టాన్(□□□□) పేర్కొన్నారు.  అలా చర్చముందుకు కదిలి గ్రామ అర్థికాంశాలు, గ్రామ ఆర్థిక వ్యవస్థ నగర ఆర్థిక వ్యవస్థతో ఎలా పోటీ పడుతున్నాయో మాట్లాడారు. అయితే గ్రామాలను తిరిగి వెనుకటి స్థితికి, ఏకాంతవాసానికి తీసుకువెళ్ళడం సాధ్యం కాదనే అంశాల పైకి చర్చ మళ్ళింది. గ్రామాల పునరుద్దరణకు, గ్రామ

అర్థిక వ్యవస్థ సంరక్షణ చాలా కీలకం. డబ్బు/వనరుల సమీకరణ, ప్రత్యామ్నాయ మారక ద్రవ్యాలు(కరెన్సీస్), స్థానిక వినియోగానికి స్థానిక ఉత్పత్తి, మారకానికి బదులుగా పరస్పర ఆధారిత/మార్పిడిని ఒక విలువగా చూడడంలాంటి కొన్ని ఆలోచనలు గ్రూపులో చర్చకు వచ్చాయి. ఇక్కడ 'డబ్బు' అనే భావనను పునరాలోచించడంపై అందరిమధ్యన ఒకరకమైన అంగీకారం ఏర్పడింది. డబ్బు - ప్రస్తుత రూపం ఒక అధికార చిహ్నంగా వుందని,మారక సాధనంగా దీని ఉపయోగాన్ని సాధ్యమైనంత మేరకు తగ్గించాలని భావించారు.

*2)ఆహార స్వావలంబన మరియు భద్రత:* గ్రూపులోని ప్రతిఒక్కరు ఎంతో ఉత్సాహంతో పాల్గొనడంతో ఈ గ్రూపులో ఒక విస్తృత స్థాయిలో సమస్యలు, ప్రాజెక్టులపై చర్చ జరిగింది. విజయవంతమైన పరిష్కారాలు అన్నిటిలోనూ వాతావరణ పరివర్తన మరియు నీటివనరుల సంరక్షణకు అనుగుణంగా సాగుచేయడం అనేది ఒక అంతర్లీనమైన ప్రేరణగా ఉన్నట్లు సర్వదా వ్యక్తమైంది.

ఇతరులను పోషించగలిగే స్థితికి నిన్ను తీసుకెళ్ల గలిగిందే వ్యవసాయం అన్న భావాన్ని, మెట్ట భూముల్లో మిశ్రమ పంటల విధానంతో, సహజసిద్ధమైన జీవ-ఎరువులతో, పెట్టుబడి అవసరం లేకుండా తమ ఆహారాన్ని తాము పండించుకొంటున్న రైతుల ఉదాహరణ ద్వారా డి.డి.ఎస్. చాలా అందంగా ప్రదర్శించింది. అలాగే కొందరు మహిళలు, సంఘాల రూపంలో అంతా ఒక దగ్గరకు చేరి, సహకార సంఘాలు (కో-ఆపరేటివ్ మార్కెట్)గా ఏర్పడి, ముందుగా తాము గరిష్ట స్థాయిలో వైవిధ్యభరితమైన పౌష్టికాహారం మరియు ఆహార స్వావలంబనను సాధించి, మిగులును కొంచం ఎక్కువ ధరలకు అమ్ముకొంటూ, లాభాలను అందరూ సమానంగా పంచుకొంటున్నారు. మిగిలిన వాళ్ళంతా రైతుల ఎక్స్చేంజి ప్రోగ్రామ్స్ (పరస్పర మార్పిడి) మరియు హెల్త్ ఫెయిర్స్ (ఆరోగ్య) కార్యక్రమాలచే స్ఫూర్తి పొందారు. భరత్ మన్సాట (Mansata), తాము తమ ఒరిస్సా పర్యటనలో మరియు ఆదివాసిల ఆహారం గురించి నేర్చుకొన్న విషయాలను, అంతరించిపోయిన మన అడవులలో ఒకప్పుడు మన ఆదివాసీలు సేకరించుకొనే ఎన్నో రకాల పుష్టికరమైన, సాగుచేయనవసరంలేని ఆహార పదార్థాల గురించి చాలా విపులంగా సభ్యులకు చెప్పారు.

"ఔషధంగా ఆహారం", అలాగే ఆరోగ్యం మరియు మందు మొక్కల పెంపకంపై పెట్టుబడి పెట్టడం గురించి కూడా చర్చించారు. టింబక్టు చుట్టుప్రక్కల పెరిగే కొన్ని రకాల మొక్కలు, సాధారణంగా కరువు సమయంలో గ్రామస్తులు వాటిని ఎలా వాడుకొనేది, మొరింగా కొమ్మలను రాత్రంతా తడిబట్టలో కట్టి వుంచి,వాటితో పౌష్టిక విలువలు కలిగిన కూరలను ఆడవాళ్ళు ఏవిధంగా తయారు చేసేది, చిరు ధాన్యాల ప్రాధాన్యత, అతిగా

ఉపయోగిస్తున్న దినుసులు, వాణిజ్య పంటల (వేరు శనగ వంటివి) పట్ల పెరుగుతున్న మోజు, దాని ఫలితాలు మరియు అధిక ధరలతో బాగా ప్రచారంలోవున్న వస్తువులు, వీటికి సంబందించిన ఎన్నో ప్రశ్నలకు మౌళీ చాలా విపులంగా వివరించారు.

*3)ప్రత్యామ్నాయ విద్య:* ప్రత్యామ్నాయ విద్యపై చర్చించిన గ్రూపు విద్యను అసంస్థాగతం చెయ్యాలని చెప్పింది. అలాగే విద్యలో వ్యవసాయ కాల చక్రం పై కూడా కచ్చితంగా దృష్టి పెట్టాలని (అందువల్ల పంట కోతల సమయంలో పాఠశాలకు మానివేసే పిల్లలను గుర్తించవచ్చు) మరియు పాఠశాల నియత/నిర్దిష్ట (structured) పద్ధతిని తగ్గించాలని చెప్పారు. ఆహార స్వావలంబన సమస్యకు సంబంధించి, పరస్పర పంపిణీ /మార్పిడి విధానం, మార్కెటింగ్ వ్యవస్థ, స్థానిక మార్కెట్లు, 'అవసరాలు విస్తరించడం' పట్ల జాగ్రత్త వహించడం వంటి ఆలోచనలను ప్రత్యామ్నాయ విద్యలో తీసుకురావడం గురించి చర్చించారు.

*4) ప్రత్యామ్నాయ రాజకీయాలు:* ప్రత్యామ్నాయ రాజకీయాలపై చర్చించడానికి చాలా ఎక్కువ మంది శ్రద్ధ చూపారు. ఈ గ్రూపులో సభ్యులు తాము ప్రత్యామ్నాయ రాజకీయాలుగా భావించిన అనేక అంశాలపై మాట్లాడారు. ఈ చర్చల్లో 'ప్రత్యామ్నాయ రాజకీయాలు మరియు రాజకీయ ప్రత్యామ్నాయం' అన్న అంశం కూడా తలెత్తింది. భాగస్వామ్యం విషయంలో మరింత అంతర్గ్రాహ్యమైన (అందరినీ తనలో కలుపుకోగలిగిన) ఒక ప్రజస్వామ్యాన్ని సాధించడం ఎలా అనేదానిపై అందరూ దృష్టి పెట్టారు. రాజకీయ పార్టీలు ఏవి కూడా కార్పొరేట్ సంస్థల మూలధనం (డబ్బు) పై ఆధారపడి నడుపరాదని, అందువల్లనే రాజకీయ పార్టీలు పక్షపాత ధోరణితో, ప్రజా సంక్షేమం పట్ల చాలా సంకుచితంగా ఉంటున్నాయని, నిజానికి అవి ప్రజా సేవ చెయ్యాల్సి వుందని అందరూ చాలా దృఢంగా విశ్వసించారు. ప్రత్యామ్నాయ రాజకీయాలు తప్పనిసరిగా మార్పును తీసుకొనివచ్చే గుణాన్ని కలిగి, విస్తృత స్థాయి రాజకీయాల పరిధిలో అన్ని రకాల సామాజిక ఉద్యమాలను మరియు ఇతర అనుభవాలను అవి ఒక చోటుకి తీసుకొని రాగలగాలని జోయ్ చెప్పారు. ఇవి గ్రామ స్థాయిలో యువతను ప్రోత్సహించేవిగా మరియు రాజకీయాలకు మరియు అభివృద్ధికి మధ్య ఒక వంతెనగా ఉండాలి. మొత్తం మీద, ఈ ప్రత్యామ్నాయానికి సాధనం ఏమైవుండాలి? లేక మనం నిర్మించదగిన మరియు ఈ ప్రత్యామ్నాయ ఆలోచనలన్నిటినీ చర్చించదగిన ఒక ప్రత్యామ్నాయ వేదిక ఏదైనా ఉందా? అనే ఒక ప్రశ్న చర్చలో తలెత్తింది. గుర్తుంచుకోదగిన మరో ముఖ్య అంశం, ఈ ప్రత్యామ్నాయ సాహసకృత్యాలను ముందుకు తీసుకొని వెళ్లగలిగే మరియు వెలుగులోనికి తెచ్చే ప్రసార మాధ్యమం (మీడియా) పాత్ర గురించి కూడా చర్చ జరిగింది.

ఒక విడత (రౌండ్) గ్రూపు చర్చ పూర్తి అయిన తరువాత, ఈ ప్రక్రియ(సెషన్)ను ముందుకు తీసుకొనిపోవడంపై బహిరంగంగా అభిప్రాయాలు కోరడంతో మరిన్ని క్రొత్త ఆలోచనలు ముందుకొచ్చాయి. సభ్యులందరిని తిరిగి, మరింత చిన్న గ్రూపులుగా విభజించి, విభిన్న అంశాల (topics) పై జరుగుతున్న ఈ చర్చలో ప్రతి ఒక్కరూ పాల్గొనగలిగే అవకాశం ఏర్పరచడమైంది. అలాగే ఈ చర్చలన్నీ కలసి చివరిగా ప్రత్యామ్నాయాలపై ఒక సమగ్రమైన చిత్రాన్ని ఆవిష్కరించే దిశగా నడిపించేందుకు కూడా అవకాశం కల్పించబడింది. ఒక ప్రక్క కొన్ని గ్రూపులు నగరీకరణ అనేది సంపద సమీకృతం కావడానికి (ఒకేచోట ప్రోగుపడి పోవడానికి) లక్షణమని, విభేదాలు పెరిగిపోవడానికి కూడా ఇదే ఒక కారణమని భావిస్తే, మరో ప్రక్క ఇంకొన్ని గ్రూపులు ఆదివాసిల మారక పద్ధతిని ఉదాహరణగా ముందుకు తెచ్చాయి, ఇది ప్రజల మధ్యనే కాకుండా తిరిగి కమ్యూనిటీకి కూడా కొంత ప్రయోజనాన్ని ఇస్తుందని చెప్పారు.  సుదీర్ఘమైన వాడివేడి చర్చల నుండి ఆచరణలోను, లక్షణంలోనూ ప్రత్యామ్నాయత కలిగిన కొన్ని ఆలోచనలు బయటకు వచ్చాయి. వీటిలో కొన్ని కీలకమైన విషయాలు, ప్రశ్నలు, భయాలు, మరియు సవాళ్ళు ఉన్నాయి, అయితే వీటిపై మరింత ఆలోచించాల్సిన అవసరం వుంది.

**బయటకువచ్చిన అంశాలు స్థూలంగా క్రింది విధంగా ఉన్నాయి:**

1. విధాన నిర్ణయాలు చేసే అధికారం స్థానిక/ప్రాంతీయ స్థాయిలోనే ఎక్కువగా ఉండాల్సిన అవసరం వుందని అందరిలో ఒక ప్రగాఢ విశ్వాసం ఉన్నప్పటికీ, అది ఏవిధంగా ఉండాలి, అయితే విస్తృత స్థాయి విధాన నిర్ణయాలను తీసుకోవడానికి  బాధ్యత వహించగలిగే నిర్మాణాలు (structures) ఏమిటి? అనే వాటిపై ఇంకా పూర్తి స్పష్టత లేదు.
2. మన ప్రయత్నాల (initiatives) లోని రాజకీయాలను మనం ముందు అర్థం చేసుకోగలమా? ప్రాథమికంగా ప్రస్తుత ఈ వ్యవస్థను మనం ఎంతవరకు సవాలు చేస్తున్నాము?
3. ప్రత్యామ్నాయ ప్రయత్నాలలోని రాజకీయాలను బయటికి తీసుకురావాల్సిన అవసరం వుంది. సాధారణంగా ఎంతో నిశ్శబ్దంగా,లోతుగా పాతుకొనిపోయి ఉండే వీటిని సవివరంగా...
4. మన వ్యక్తిగత ప్రయత్నాలను అంచనా వేయడానికి, అలాగేమనం కోరుకొంటున్న సమాజం గురించి మనకు ఒక కల (vision) ఏమైనా ఉందా? మనం ఒక ప్రాథమికమైన మార్పును తీసుకొస్తున్నామని ఇంకా ఏయే విధాలుగా తెలుసుకోగలం? ఒకటికి మించి ఎక్కువ విజన్స్ ఉండే అవకాశం ఉందా?
5. పరిణామాత్మక రాజకీయాలు మరియు వ్యవస్థీకృత మార్పు అవసరం. కానీ, ఈ మార్పునకు మూలకాలు ఏమై ఉంటాయి? అలాగే ఏ రాజకీయ సంస్థ (agency) దీన్ని ముందుకు తీసుకువెళుతుంది?

6. వ్యక్తులుగా మనలో మనకే మార్పు పైన గందరగోళం ఉంటుంది.
7. ఇక్కడ గ్రామీణ, నగర ప్రాంతాల మధ్య సంబంధాలు ఏమి కనిపించడం లేదు. నగరాన్ని కూడా మార్చాల్సిన ఒక అవసరమైతే ఎంతైనా వుంది.
8. 'సముదాయం' (కమ్యూనిటీ) అనే పదం అర్థం మరియు దాన్ని ఉపయోగించే పద్ధతుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఒకే కమ్యూనిటీ లోపల అంతర్గతంగా ఎన్నో తారతమ్యాలు, అసమానతలు ఉంటాయి, వాటి పట్ల స్పష్టమైన అవగాహన అవసరం.
9. ఒక వ్యవస్థీకృత (systemic) సమస్య పట్ల మనకు మంచి అవగాహన ఉండాలి, అందుకు మనమంతా కలసికట్టుగా పని చేయాలి.
10. స్థానిక పరిపాలన సామాజికంగా న్యాయబద్ధమైన నిర్ణయాలు తీసుకోగలుగుతుందా?
11. చాలా చర్చల్లో పిల్లలు మరియు మహిళల విషయంలో ఒక పెద్ద అగాధమే కన్పిస్తుంది.

*ఒక ప్రత్యామ్నాయ చట్రం(ఫ్రేమ్ వర్క్)రూపకల్పన దిశగా:*

ఈ ప్రత్యామ్నాయ చట్రం పై ఒక ముసాయిదా(డ్రాఫ్ట్) ఇంగ్లిషులో తయారుచేసి, ముందుగానే అందరికీ పంచడమైంది. తెలుగు మరియు హిందీ అనువాదాలను మరింత మెరుగుపరచే ఉద్దేశ్యంతో తరువాత సెషన్ లో చర్చకు పెట్టారు. ఈ ఫ్రేమ్ వర్క్ యొక్క ప్రజాస్వామ్యబద్ధమైన రూపకల్పనపై ఇక్కడ అందరికీ ఒక ఉమ్మడి అంగీకారం ఉంది. దీనిలో వివిధ రకాలైన ముఖ్య ప్రత్యామ్నాయ ప్రయత్నాలన్నిటినికీ చోటు కల్పించబడాలన్నది ఈ ఉమ్మడి అవగాహనలో కీలక అంశం. దీనిలో పరిగణలోనికి తీసుకోవలసిన అంశాలు కొన్ని ఇక్కడ వెల్లడించబడ్డాయి అవి: నగర సముదాయాల విషయంలో స్థానికత (localization) ను చూడడం ఎలా? గౌరవప్రదమైన శ్రమ(dignity of labour) ముఖ్యమే కానీ, అది దళిత కార్మికుల యథాపూర్వస్థితిని చట్టబద్ధం చేయడం కూడా సరికాదు అనే విషయం చర్చకు వచ్చింది.

ఈ ప్రక్రియలో యువతను ఏవిధంగా కలుపుకు పోవాలన్నది మరో ముఖ్య చర్చనీయాంశము. ఈ విషయంలో భిన్న అభిప్రాయాలు వినిపించాయి. నిజానికి, యువత ఎల్.జి.బి.టి. (LGBT) వంటి హక్కులకు సంబందించిన సమస్యలకు చాలా దగ్గరగా ఉంటారు. అయితే, దళిత ఉద్యమాలు, శ్రామిక ఉద్యమాల వంటి ఉద్యమాల విషయంలో వీరు ఉదాసీనంగా వుండే అవకాశం మొదలైనవి కూడాచర్చకు వచ్చాయి.సభ్యులు లేవనెత్తిన వ్యక్తిగత స్వేచ్ఛ అనే విషయం కూడా యువతకు వర్తించేదే. మనం సాముదాయిక హక్కులు (కమ్యూనిటీ రైట్స్), సామూహికతల గురించి ఎక్కువగా ఆలోచిస్తున్నప్పుడు, వ్యక్తిగత స్వేచ్ఛ అనేది దీనిపై చీకటి కమ్మినట్లు కమ్మే అవకాశం, అది జరుగకూడదనే విషయాన్ని ఎక్కువ మంది నొక్కి చెప్పారు. యువత

భాగస్వామ్యం అంతగా లేకపోవడానికి, మేధావుల పరిధిలో ఉపయోగించే భాషలోని సంక్లిష్టత కూడా కారణం కావచ్చనే అభిప్రాయం వినిపించింది. దాంతో చర్చ భాష పైకి అంటే, యువతను ఆకర్షించడానికి భాషను ఒక సాధనంగా ఉపయోగించవలసిన పద్ధతులపైకి మళ్ళింది. మేధావులచే ప్రస్తుతం వాడబడుతున్న భాషా విధానం ఒక అడ్డంకిగా వుండి, అది చివరకు అనుకోకుండానే కొంత మంది బహిష్కరణకు దారి తీస్తుందా?అనేదాన్ని దృష్టిలో పెట్టుకొని, స్థానికులు (యువతకు సంబందించినవారు), వారే తయారుచేసినటువంటి ఒక భాషను దత్తత చేసుకోవాలనే (అనుసరించాలనే) ఒక సలహా కూడా వచ్చింది. ఏది ఏమైనప్పటికి, ఏదైనా ఒక విషయంలోని సంక్లిష్టతను సాదాసీదాగా మార్చినంత మాత్రానో లేక ఆకర్షణీయంగా తయారుచేసినంత మాత్రనో అది న్యాయబద్ధమైనది అయ్యిపోదని కొంతమంది సలహా ఇచ్చారు (ఉదాహరణకు ప్రధాన స్రవంతిలో మార్కెటింగ్ మరియు ప్రకటనలలో ఉపయోగిస్తున్న పద్ధతిలాగా ఉంటుంది). ఒక్కొక్కసారి ఇది మితిమీరిన సాధారణీకరణకు, అసలు విషయం నీరు కారిపోవడానికి కూడా దారితీయవచ్చు. భావోద్రేకమైన, అవసరమైన సమాచార ప్రసారం కొంత వరకు మంచిది. కమ్యూనిటీ వర్క్ వంటి ప్రయోగాత్మక అవకాశాలపై దృష్టి పెట్టడం కూడా అవసరం.

‘పని’ అనే భావనను మరింత లోతుగా,విమర్శనాత్మకంగా చూడాల్సిన అవసరం వుంది, శారీరక శ్రమ (కాయకష్టం) అనే అంశంపై మరింత దృష్టి పెట్టాలనే వాదన కూడా వినిపించింది. ‘పని’కి సంబందించినంత వరకు, ‘పని మరియు విశ్రాంతి’ అనే రెండు భావనలను గతంలో లాగా (పెట్టుబడిదారీ వ్యవస్థచే సృష్టించ బడినట్లు) కాకుండా తిరిగి నిర్వచించుకోవాలి. పనిని మరింత సృజనాత్మకంగా మార్చుకొని, తద్వారా మన సమయంపై పట్టు సాధించుకోవాలి.

గ్రామాలు స్వయం-సమృద్ధిని దాటి స్వయం□ఆధారిత(నిర్ణయ) స్థితిని చేరుకోవాలి, వనరులు/ఎనర్జీ/ద్రవ్యం కేంద్ర మరియు స్థానిక కమ్యూనిటీల మధ్య మారకం కాగలిగిన ఒక సరియైన వ్యవస్థ ద్వారా లోపలికి, బయటికి మధ్య పరస్పర సంబంధాలు పరిణామాత్మకంగా (మార్చుకోగలిగిందిగా) ఉండాలి.

అంబేడ్కర్, గాంధీ,మార్క్స్ మొదలైనటువంటి ఆలోచనాపరులు/తత్వవేత్తల విభిన్న సిద్దాంతల ఆధారంగా వ్యక్తులు మరియు ఉద్యమాల యొక్క రాజకీయ భాగస్వామ్యమం ప్రగతి పథానికి దారితీయాలనే, వీరు రాజకీయ మార్పుకు ప్రతినిధులుగా పని చేయాలనే ఆలోచన, అలాగే వికలాంగుల దృక్పథాలను, హక్కులను కూడా కలుపుకోవాలనే ఆలోచనలుకూడా చర్చల్లోకి వచ్చాయి. ఇతర రంగాలు, సంస్థల ప్రవేశం, నిషేధం మరియు ఇతర కీలక అంశాలుఎన్నో ప్రముఖంగా చర్చలోకి వచ్చాయి.

## *అభిప్రాయాల సేకరణ మరియు కార్యాచరణ ప్రణాళిక (Follow Up and Feedback):*

ప్రస్తుత చర్చపై అభిప్రాయ సేకరణ మరియు ఇక్కడ జరిగిన సంభాషణలను మరియు పరస్పరం పంచుకొన్న ప్రత్యామ్నాయల సమాచారాన్ని ఎలా ముందుకు తీసుకు వెళ్లాలనే కార్యాచరణల గురించి చివరి సెషన్స్ లో సభ్యులు స్పందించారు. ఇక ముందు చేపట్టబోయే చర్యలు క్రింది విధంగా ఉండాలని భావించారు.

1. ఈ ప్రయత్నాలు మరింత స్పష్టంగా వెల్లడికావడానికి ప్రసార మాధ్యమాన్ని (ప్రధాన మరియు ప్రత్యామ్నాయ మీడియాయలు రెండింటిని) భాగస్వామిని చెయ్యాలి.
2. ఈ ప్రయత్నాన్ని ఇక ముందు కూడా కొనసాగించడానికి ఇ-మైల్స్ జాబితాను తయారుచేయాలి.
3. సేంద్రియమైన నగరీకరణ (organic urbanization) యొక్క అవసరాన్ని సంగమ ప్రక్రియలో మరింత బాగా వ్యక్తీకరించాలి, నగర పేదల జీవనోపాధి సమస్యలు మరియు సుస్థిరతలను కూడా ఇందులో కలుపుకోవాలి.
4. ఇందులో పాల్గొనే సంస్థల ప్రొఫైల్స్ (వివరాలు) తయారుచేసి, మిగిలిన వారితో పంచుకోవాలి.
5. స్వచ్ఛంద సేవను మరియు స్థానికంగా ఆర్థిక వనరుల సేకరణను ప్రోత్సహించాలి.
6. మనం పని చేస్తున్న ప్రజల కథలను డాక్యుమెంట్ చెయ్యాలి, 'బాగా బ్రతకడం' అంటే అర్థం ఏమిటి? వంటి కొన్ని సాధారణ ప్రశ్నలను వీటికి జోడించాలి.
7. రాబోయే సంగమం నాటికి మరిన్ని సామాజిక ఉద్యమాలను ఇందులోకి తీసుకురావాలి.
8. పూర్తిగా విద్య & అభ్యాసం మీద ఒక సంగమం, అలాగే ఆహారం మీద మరొకటి ఏర్పాటు చెయ్యాలి.
9. రాబోయే సంగమంలో, ఒక రోజు వికల్ప సంగమం మేళా ఉండాలి, దీనిలో ప్రజలందరూ పాల్గొనవచ్చు.
10. మరిన్ని ప్రాంతీయ వికల్పసంగమాలు ఉండాలి.
11. ప్రాంతీయ/ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యవస్థలపై సమావేశాలు జరగాలి. అలాగే సంగమాలలో గుర్తించిన సమస్యలను ముందుకు తీసుకుపోవడానికి (పరిష్కారానికి) స్థానికంగా సమావేశాలు ఉండాలి. ఈ సమావేశాలలో కమ్యూనిటీలు, యువత మరియు పిల్లలు పాల్గొనేటట్లు చూడాలి.
12. ఈ సమావేశాల ద్వారా పిల్లలు, యువత దృక్పధాలను కూడా సంగ్రహించి,ఈ సంగమాలకు తెలియ జేయాలి.
13. యువతకు మరింత ఎక్కువ మరియు మంచి సారస్వతము(లిటరేచర్)ను ప్రవేశపెట్టాలి.

14. ఇంతకు ముందరి ప్రత్యామ్నాయాల నుండి నేర్చుకొన్న అంశాల ప్రకారం, స్వాతంత్ర్యానికి ముందు ప్రారంభమైన ప్రయత్నాలు మరియు మన దేశానికి చెందిన, బుద్ధుడు, కబీర్, గాంధీ మొదలైన కొంతమంది మేధావుల భావజాలాన్ని స్టడీ సర్కిల్స్ ద్వారా ప్రచారంలోకి తేవాలి. అయితే మనకున్న సొంత ఆదర్శ దృష్టిని విడనాడి, కేవలం బాగా ప్రచారం పొందిన లేక ప్రధాన స్రవంతిలో ప్రబలంగావున్న ఆలోచనా విధానం, మరీ ముఖ్యంగా కేవలం బ్రాహ్మణిక భావజాలంతో నిండిపోయిన యోగా వంటి సంప్రదాయబద్ధ ఆచారాల నుండి స్ఫూర్తిని పొందడం కాకుండా, దాన్ని దాటుకొని బయటకు వెళ్ళి, ఎక్కువ స్థానిక సంస్కృతులు, ప్రాచుర్యంలోలేని తత్వవేత్తల ఆలోచనలు మొదలైన వాటి నుండి స్ఫూర్తిని పొంది, వాటి ఆధారంగా ప్రత్యామ్నాయలను పెంపొందించడం ముఖ్యం.
15. తిరిగి వెనక్కి వెళ్ళి మన మూలాలు, ఆచారాల వెంట నడుస్తూనే, ఆత్మ విమర్శ (reflection of self) కు ఎక్కువ అవకాశం కల్పించాలి.
16. ప్రతిఒక్క ప్రయత్నాన్ని(ఇనీషియేటివ్) మరింత సమగ్రంగా తయారుచేయడానికి, ఇనీషియేటివ్స్, ఆర్గనైజేషన్స్ (సంస్థల) మధ్య, అన్నిరంగాలకు సంబంధించి, సామర్థ్యాలు మరియు అనుభవాలను మరింతగా పరస్పరం పంపిణీ చేసుకోవలసిన అవసరం ఉంది.
17. పోలవరం ప్రాజెక్టు వ్యతిరేక పోరాటంలో పాల్గొనేందుకు ***పోలవరం యాత్ర***లో పాల్గొనండి
18. వికల్ప సంగమం నోట్(వివరణ)ను కన్నడ మరియు తమిళ భాషలలోనికి అనువాదం చెయ్యాలి.
19. వికల్ప సంగమం సమాచారాన్ని విస్తరింప చేయడానికి ఒక వ్యక్తి పూర్తి సమయం పని చేయాలి.

## *సంగమానికి సంబంధించి ఫీడ్ బాక్ పాయింట్లు (అభిప్రాయాలు):*

1. సెషన్స్ ను మరికొంత తక్కువ సమయానికి కుదించాలి, అందువల్ల సభ్యులకు సాయంత్రం పూట చర్చించుకోవడానికి మరికొంత ఖాళీ సమయం దొరుకుతుంది.
2. అప్పటికప్పుడే బృందాలుగా ఏర్పడడానికి (spontaneous groupings) ఎక్కువ అవకాశం ఉండాలి.
3. మరిన్ని ఎనర్జైయిజర్స్, నడక మొదలైన శారీరక పనులు ఉండాలి
4. కొన్ని సెషన్స్ కు విషయ పరిజ్ఞానం కలిగిన విద్యావేత్తలు, నిపుణులు మొదలైనవారు ప్రధాన వక్తలుగా ఉంటే బాగుంటుంది.
5. ప్రత్యేకించి 4 లేక 5 ప్రత్యామ్నాయ ప్రయత్నాలను తీసుకొని, వాటిని బాగా లోతుగా విపులంగా పరిశీలించాలి.

కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి తోడ్పడిన వారందరికీ, ముఖ్యంగా టింబక్టు కలెక్టివ్, కల్పవృక్ష బృందాలకు ధన్యవాదములు తెలియజేయడంతో సంగమం ముగింపు దశకు చేరింది. తమ కర్తవ్యాన్ని ఎంతో చాకచక్యంగా నిర్వర్తించిన అనువాదకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. తదుపరి సంగమం ఫిబ్రవరి 2015లో తమిళనాడులో జరుగుతుందనే ప్రకటనతో వికల్పసంగమం కార్యక్రమం ముగిసింది.



**నివేదిక తయారుచేసినవారు:** రాశి (కల్పవృక్ష)

**సహాకారం:** శిలాజిత్ & అకిలేష్(టింబక్టు కలెక్టివ్), బ్రిజ్ బాలా(ఆర్గానిక్ ఇండియా), మీనల్, సుజాత, ఆశిష్, వినయ్ మరియు షీబా (కల్పవృక్ష)

**ఫోటోగ్రఫీ:** ఆశిష్ (కల్పవృక్ష),& జాన్ (సి.ఇ.డి.)

**సంప్రదించవలసిన చిరునామా:** rashi.mish@gmail.com

# అనుబంధం : పాల్గొన్న సంఘాలు పంచుకొన్న సమాచారం

**టింబక్టుకలెక్టివ్** ఒక గ్రామీణాభివృద్ధి సంస్థ, భారతదేశంలోనే అత్యంత కరువు ప్రాంతాలలో రెండవది అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లాలోని నాలుగు మండలాలు – చెన్నేకొత్తపల్లి (సి.కె.పల్లి), పెనుకొండ, రాంగిరి మరియు రొద్దం మండలాల్లో పనిచేస్తుంది. గత 20 సంవత్సరాలుగా వీరు గ్రామీణాభివృద్ధి సమస్యల పరిష్కారానికి పర్యావరణ పునరుద్దరణ (ఇకో-రిస్టోరేషన్), బాలల హక్కులు, యువత అభివృద్ధి, వికలాంగుల హక్కులు, మహిళలతో ప్రత్యామ్నాయ బ్యాంకింగ్, సేంద్రియ వ్యవసాయం మరియు ఉత్పత్తిదారుల యజమాన్యం క్రింద నడిచే వ్యాపారాల అభివృద్ధి వంటివాటి ద్వారా కృషి చేస్తున్నారు.

**సంగీత** చెన్నైలోని 'రిస్టోర్' **(Re Store)** నుండి వచ్చారు. 'రీస్టోర్' గత ఆరు సంవత్సరాలుగా సేంద్రియ నిల్వలపై పనిచేస్తున్నది. ప్రధాన స్రవంతిలోని అనేక కార్యక్రమాల మధ్య, వాటికి భిన్నంగా, కొంత క్రొత్తగా మరియు ప్రత్యామ్నాయంగా చేయాలనే ఆలోచనతో దీన్ని చేశారు. పట్టణ ప్రజలు కూడా ఆసక్తి చూపుతున్నారు. అందువల్ల సంప్రదాయబద్దమైన ఆహారం, నూలు వస్త్రాలు, వివిధ రకాల సంప్రదాయ బద్దమైన బియ్యం అమ్మకం ప్రారంభించారు. కానీ ప్రధాన స్రవంతిలోని వాడుక వ్యవస్థ నుండి సవాలు ఎదుర్కోవలసి వచ్చింది. మొత్తం మీద తమ సేంద్రీయ ఆహారోత్పత్తులకు సర్టిఫికేట్ ఏమీలేకపోయినా వాలంటీర్లు, ఉత్పత్తిదారులు, వినియోగదారుల మధ్య గట్టి నమ్మకంతో వారు ఈ సాహస కృత్యాన్ని నడప గలుగుతున్నారు. దీన్ని మెచ్చుకొంటూ, జస్ట్ చేంజ్/ఎకార్డ్ నుండి స్టాన్, ప్రజల్లో ఆ నమ్మకాన్ని తిరిగి పెంచడం చాలా ముఖ్య మన్నారు.

**డెక్కన్ డెవలప్మెంట్ సొసైటి** నుండి వచ్చిన **చంద్రమ్మ**మరియు ఆమె స్నేహితులు సర్టిఫికేట్ ఉన్నప్పటికీ కూడా రిస్టోర్ వారు చెప్పిన అనుభవాన్నే ఇంచుమించు వీరు కూడా పంచుకొన్నారు. అదనంగా వీరు తమకు ఒక కమ్యూనిటీ రేడియో ఉందని, దానిద్వారా వారు అందిస్తున్న విత్తనాల రకాలు, వాటి అందుబాటు సమాచారం ప్రజలకు తెలియజేస్తామని చెప్పారు. చంద్రమ్మ ఉన్నత కులాలకు చెందిన భూస్వాముల అణచివేత ప్రవృత్తిని, ముఖ్యంగా గతములో వారు ఎవరి మీదనయితే ఆధారపడి ఉన్నారో వారి స్వభావం గురించి చెప్పారు. సొంతంగా పశువులు, విత్తనాలు కలిగి వుండే శక్తిసామర్ధ్యలను పొందడంవల్ల తమ గ్రామాల్లో మహిళలు ఆర్ధిక స్వావలంబనను, సామాజికంగా,ఆర్ధికంగా సాధికారతను సాధించారని,

ప్రస్తుతం ప్రజలు తమ వద్దకు వచ్చి విత్తనాలను పట్టికెళ్లే స్థితి ఉందని. ఒకరు ఇతరులను పోషించగలిగే స్థితికి వ్యవసాయాన్ని తప్పక అభివృద్ధి చేయాలని ఆమె కోరారు.

**ఆమ్ ఆద్మీ పార్టీ** నుండి కిరణ్ రైతుల రాజకీయ హక్కుల గురించి ఒక భిన్నమైన కధనాన్ని వివరించారు. భారీ కార్పొరేటు వ్యవసాయ – వాణిజ్య గృహాల/సంస్థల దురాక్రమణ నుండి చిన్నసన్నకారు రైతులరక్షణకు రైతులకు రాజకీయ హక్కులు తప్పనిసరని **రైతు స్వరాజ్య వేదిక** గట్టిగా అభిప్రాయ పడుతుంది. దళిత రైతులకు భూమి హక్కుల సాధన మరియు రాజకీయ పార్టీల రైతు విభాగంతో సంబంధాల అభివృద్ధి కోసం తాము 'కిసాన్ స్వరాజ్ యాత్ర'కు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని కిరణ్ చెప్పారు.

**రూరల్ అండ్ ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ సొసైటి** (□□□□) నుండి **సి. భానుజ** బాల కార్మికుల సమస్యల గురించి మాట్లాడారు, ఈ సమస్య పరిష్కారమునకు జీవనోపాధి విధానం (livelihood approach) చేపట్టడం అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. భానుజ హ్యూమన్ ట్రాఫికింగ్ (మనుషుల అక్రమ వ్యాపార) సమస్యపై పనిచేస్తున్న **ఆంధ్రప్రదేశ్ ఉమెన్ నెట్ వర్క్**లో కూడా పని చేస్తున్నారు, ఇది ఇప్పటివరకూ దాదాపుగా ఏడు రెస్క్యూ మిషన్స్ (ఆపదలో చిక్కుకొన్నవారికి సహకారం)ను చేపట్టింది. ఆమె అభిప్రాయంలో, వేరుశనగ వంటి ఒకేరకం పంట వల్ల జీవనోపాధి విచ్ఛిన్నం అవుతుంది. సమిష్టి వ్యవసాయం రద్దు కావడం కూడా రైతు ఆత్మహత్యలకు ఒక కారణమని ఆమె అన్నారు.

**దానా నెట్ వర్క్** నుండి **సుజాత** మరియు **ఫర్హాన్** సేంద్రీయ ఆహార పదార్థాల ఆన్ లైన్ మార్కెటింగ్ పై ఒక ప్రత్యామ్నాయ దృక్పథాన్ని వెలిబుచ్చారు. ఇది మారక వ్యవస్థను పారదర్శకంగా మరియు సుస్థిరంగా మారుస్తుందని వీరు దృఢంగా నమ్ముతున్నారు. ఉత్పత్తులను ఎవరికి అమ్మాలి? ఏ ధరకు అమ్మాలి? మొ. సమస్యలను ఇది పరిష్కరించ గలుగుతుంది. వీరు ఆన్ లైన్ ద్వారా నేరుగా వినియోగదారుల గుమ్మంలోనికి వెళ్ళగలిగే ఒక సులభమైన వర్తక నిర్వహణను ప్రవేశపెట్టడం వల్ల, దీనిలోని ఒక యూజర్ ఫ్రెండ్లీ సాఫ్ట్ వేర్ చాలా తేలిగ్గా రైతు కొనుగోలుదారును చేరుకొనగలిగే అవకాశం కల్పిస్తుంది. ఈ సాఫ్ట్ వేర్ లోని సరళత వల్ల కంప్యూటర్ గురించి చాలా తక్కువ తెలిసినవాళ్లు, ఏమి తెలియనివారు కూడా దీన్ని బాగా ఉపాయోగించు కొంటున్నారని, దాని గొప్పతనం గురించి తెలియజేశారు.

**ఉమాశంకరి** తన రోజులతో పోలిస్తే, క్రొత్త తరం ఎదుర్కొంటున్న ఆర్థిక ఒత్తిడిని గురించి ఎక్కువగా ఆలోచిస్తున్నట్లు చెప్పారు. బయటి నుండి నిధులు లేకుండానే తాను రైతులతో పనిచేయడం ప్రారంభించానని ఆమె చెప్పారు. ఆ మొత్తం ప్రాంతం మంచి నీళ్ళ సమస్యతో తీవ్రంగా బాధ పడుతున్నందు వల్ల వాటర్ షెడ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియలో వివిధ ప్రభుత్వ పథకాలేవీ పని చేయలేదు కానీ, వాసన్ (WASSAN) మరియు సి.డబ్ల్యూ.ఎస్. వంటి సంస్థలు మాత్రం తమ పూర్తి సహకారం అందించాయి. అయితే రైతుల ఆత్మ విశ్వాసం చాలా తక్కువ స్థాయిలో ఉన్నట్లైతే మాత్రం ఒక భారీ స్థాయిలో మన ప్రయత్నాలు/కృషి అవసరం అవుతాయి, అప్పుడు నిధుల ప్రశ్న కూడా ఒక ముఖ్య కారకం అవుతుందని ఆమె చెప్పారు.

**వాసన్ (WASSAN)** నుండి **సవ్యసాచి** గ్రామ, మండల స్థాయిలో వ్యవసాయ కార్యకలపాలన్నింటిని ఏకీకృతంచేయడంలో తన కృషి గురించి పంచుకొన్నారు. వాటర్ షెడ్ వ్యయంలో విస్మరించిన సమస్యలను ఎత్తి చూపారు. ప్రభుత్వ వ్యయం వ్యవసాయ సంస్థలు/కార్యక్రమాలపై సరిపడినంత చెయ్యాలన్నారు. మొత్తం వాటర్ షెడ్ నిర్మాణ కార్యక్రమాలన్నీ వాసన్ (WASSAN) పథకం ఆర్.ఆర్.ఎ. క్రిందికే వస్తున్నాయి.

**వికాస విద్యా వనం** పేరుతో **పరిమి** ఒక ప్రత్యామ్నాయ పాఠశాలను విజయవాడ దగ్గర ప్రారంభించారు. ఇక్కడ పిల్లలు ఎటువంటి ఈర్ష్యాసూయలకు, కెరీర్ కోసం గొంతు కోత పోటీకి (పిచ్చి పరుగుకు) తావు లేకుండా, తమ బ్రతుకు తాము స్వేచ్ఛగా బ్రతుకుతారు. ఇక్కడ ప్రధానంగా ప్రకృతితో కలసి ఎలా బ్రతకాలి, ప్రకృతి వనరుల విలువను అర్థం చేసుకోవడం మొదలైనవి బోధించడంపైనే ఎక్కువ దృష్టి పెడతారు. ఇక్కడి అభ్యసన విధానం నిజ జీవిత అనుభవాల ఆధారంగా రూపొందించబడి, ఇది ఒక యాంత్రికమైన వ్యక్తిని తయారు చేయడం కాకుండా, పిల్లల్లో భావప్రసార శక్తిని పెంపొందించేందుకు కూడా సహకరిస్తుంది. ఇది పూర్తిగా ఆటలు మరియు లలిత కళలు వంటి కార్యక్రమాలు, స్నానాల గదులను శుభ్రం చేయడం, తన బట్టలను తామే ఉతుక్కోవడం వంటి వ్యక్తిగత అవసరాలను తీర్చుకోవడం లాంటి అంశాలతో నిండివుండే పాఠశాల విధానం.

**శ్రీనివాసులు, జయ రమేష్ మరియు శ్రీ రామచంద్ర** ఒక స్వచ్ఛంద సేవా సంస్థ '**నిస్వార్థ**' తరపున మాట్లాడడానికి వచ్చారు. మనం జీవించడం కోసం మన సమాజ వనరుల నుండి మనం పొందిన వాటిని తిరిగి ఆ సమాజానికి ఇవ్వాలనే ఆలోచనే ఇది. కాబట్టి వాలంటీర్లు ప్రతీ నెలలో ఒక రోజు వివిధ అభివృద్ధి పనుల

కోసం వెచ్చించాలి. ఈ కార్యక్రమాలను పర్యావరణపరమైన పనులు, సామాజికపరమైన బాధ్యతలు మరియు ఇతర అభివృద్ధి పనులుగా విభజించారు. వివిధ వృత్తులకు చెందిన ప్రజలు, ఒక్కొక్కరు కేవలం రు.100/- కట్టి 'నిస్వార్థ' లో చేరారు, నిజానికి అభివృద్ధి పనులను చేపట్టడానికి ఒక సమృద్ధికరమైన నిధిని నడపడానికి ఇది ఒక మంచి మొత్తం.

**కృష్టప్ప** రాజకీయ పార్టీలలో ప్రత్యామ్నాయాలు మరియు సుస్థిరతను గురించి మరియు మంచి ఆచరణ పద్ధతుల (practices) అవసరాన్ని గురించి ఎక్కువగా మాట్లాడరు.

**నళిని** బెంగుళూరు నగర వ్యర్థ పదార్థాల నిర్వహణకు సంబంధించి నగర దృక్పథాన్ని పంచుకొన్నారు. ఈ ప్రయత్నాన్ని **హసిరు దళ** అని పిలుస్తారు, నగరంలో 25,000 మంది ప్రజలను చేరుకోవడం దీని లక్ష్యం. ఇప్పటివరకు వీరు 10,000 మందిని చేరుకొన్నారు. ఘన పదార్థాలు, తడి చెత్త మరియు పారిశుద్య సంబంధ వ్యర్థాలకు వేరువేరు ధరలను ఏర్పాటు చేశారు. ఈ ప్రయత్నానికి అపార్ట్మెంట్లు వాళ్ళు చెత్తను దాని స్వభావాన్ని బట్టి వేరుచేస్తూ, చెత్త పరిమాణాన్ని తగ్గించడానికి తోడ్పడుతున్నారు.

**'జస్ట్ చేంజ్**' భాగస్వామ్య/ఉమ్మడి పెట్టుబడితో, ఉత్పత్తిదారులు మరియు వినియోగదారులకు మద్య వ్యాపారం ప్రత్యక్షంగా జరగడానికి అవసరమైన మౌళిక వసతులను నిర్మించడం, తద్వారా సామాజిక మార్పు ప్రక్రియలో పెట్టుబడిదారులకు చురుకుగా పాల్గొనే అవకాశం అనే భావనపై ఆధారపడి క్షేత్ర/బాగా క్రింది స్థాయిలో పనిచేస్తున్న సంస్థ. దీనివల్ల ఉత్పత్తిదారులకు మంచి ధరను కల్పించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను తక్కువ ధరలకు అందించడం సాధ్యమవుతుంది. కాబట్టి న్యాయమైన/సరసమైన వ్యాపారంలో మామూలుగా పాల్గొనలేని పేద మరియు వెనుకబడిన ప్రజలు కూడా దీనిలో చేరవచ్చునని 'జస్ట్ చేంజ్' నుండి స్టాన్ వివరించారు.

***పీపుల్స్ యాక్షన్ ఫర్ క్రియేటివ్ ఎడ్యుకేషన్* (PEACE)** ఆంధ్రప్రదేశ్ లోని నల్గొండ మరియు మెదక్ జిల్లాలలో గ్రామీణాభివృద్ధి రంగంలో పనిచేస్తున్న ఒక గ్రామస్థాయి (grass root) సంస్థ. పేద మరియు సన్నకారు రైతులు, మహిళలు, పిల్లలు మరియు వికలాంగుల జీవన పరిస్థితుల మెరుగుదలకు కృషి చేస్తుంది.ఫుడ్ ఫెస్టివల్స్ (ఆహార పదార్థాల ప్రదర్శన లేక వేడుకలు)ను ఏర్పాటుచేస్తారు. మినీ నెట్ వర్క్ (MINI network)లో కూడా వీరు భాగస్వాములు.

**'మహిళా సమాఖ్య'** మహిళల సాధికారత కొరకు ముఖ్యంగా, వ్యవసాయ రంగంలో మహిళలు విధాన నిర్ణయ ప్రక్రియలో పూర్తిగా పాల్గొనేందుకు కృషి చేస్తుంది. వీరు చిన్న చిన్న వ్యవసాయ కమతాలన్నిటిని ఒక చోటకు ప్రోగుచేసి, సేంద్రియ వ్యవసాయమును ప్రోత్సహించడానికి 5 జిల్లాల్లో ఒక ప్రాజెక్ట్ ను ప్రారంభించారు. ఈ జిల్లాల్లో వీరు ఆహార ధాన్యాల నిల్వ బుట్టలు, విత్తన బ్యాంకులు, ఆహార ధాన్యాల దాతృత్వం, సెల్ఫ్ మైక్రో – ఫైనాన్స్ (స్వయం సహాయక చిన్న తరహా ఆర్థిక సంస్థలు) మరియు మహిళల భూమి హక్కుల పై కూడా పని చేస్తున్నారు. ప్రస్తుతానికి ఈ ప్రాజెక్టు ఆగిపోయినప్పటికీ, ఈ ప్రక్రియ ముఖ్యంగా మహిళా సంఘాలు విధాన నిర్ణయంలో ఎక్కడైతే సాధికారత సాధించయో అక్కడ ఇంకా కొనసాగుతూనే వుంది.

**చంద్రశేఖర్** ఎన్నో గ్రామాల ముంపుకు మరియు భారీ స్థాయిలో నిర్వాసితకు దారితీసే పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా స్థానిక గ్రామాల ప్రజలను చైతన్యపరచడంలో నిమగ్నమై ఉన్నారు. ఈ వ్యతిరేక పోరాటంలో సానుభూతితో కూడిన  సానుకూలమైన సంప్రదింపులు మరియు శాంతియుత పరిష్కారాలకు వీరు ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చారు.

**ఎర్త్ 360** అనేది మన ప్రధాన ఆహారంలో చిరు ధాన్యాలను భాగం చెయ్యడం మరియు ఆ పంటలను తిరిగి పండించడం లక్ష్యంగా సాగే ఒక వ్యాపార కార్యకలాపం. వీరు రైతులకు మరియు సంస్థలకు రిసోర్స్ గ్రూపుగా వ్యవహరిస్తారు. మార్కెట్ కార్యకలాపాలలో పాల్గొంటారు. వర్షాధార సాగులో ఎదురయ్యే భిన్న/గడ్డు పరిస్థితులలో సాంకేతిక పరమైన సహకారంతో సహా, బహుళ ప్రయోజనాల కొరకు అవసరమైన ప్రక్రియలను ఎర్త్ 360 చేపడుతుందని దినేష్ చెప్పారు.

## సభ్యుల జాబితా (List of Participants)

| పేరు | సంస్థ పేరు | చేస్తున్న పని స్వభావం | ఈమైల్ (Email) | ఫోన్ నంబరు |
|---|---|---|---|---|
| సిద్ధార్థ రావు | ఆదివాసీ ట్రస్ట్ | ఇకాలజీ అండ్ కన్సెర్వేషన్ | sidsrao@gmail.com | |
| షీబా డెసోర్ (Shiba Desor) | కల్పవృక్ష | సభ్యులు | desor.shiba@gmail.com | 8237216954 |
| సుజాతా పద్మనాభన్ | కల్పవృక్ష | సభ్యులు | sujikahalwa@gmail.com | 8805246225 |
| వినయ్ నాయర్ | కల్పవృక్ష | ఇంటర్న్ | vinaynair0887@gmail.com | - |
| సుభాష్ కోల్కర్ | ఎన్.ఎ.పి.ఎం. | సభ్యులు | kolhekar.suhas@gmail.com | 9422986771 |
| రాశి మిశ్రా | కల్పవృక్ష | | rashi.mish@gmail.com | 9968723242 |
| హేంలత వర్మా (HemlataVerma) | మహిళలపై అంతర్జాతీయ పరిశోధనా సంస్థ (ఇంటర్ నేషనల్ సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఉమెన్) | జెండర్ మరియు యుక్త వయస్సు బాల బాలికలపై పరిశోధన | hverma@icrw.org | 7838007228 |
| కిరణ్ కుమార్ విస్సా | ఎ.ఐ.డి., ఆషా (AID, ASHA), రైతు స్వరాజ్య వేదిక, ఎ.ఎ.పి. | సుస్థిర వ్యవసాయ వృద్ధి, మెరుగైన విధానాల కొరకు సేంద్రియ వ్యవసాయదారుల ఉద్యమం, ప్రత్యామ్నాయ రాజకీయాలను బలోపేతం చెయ్యడం | kiranvissa@gmail.com | 9701705743 |
| సంయుక్త గొర్రెపాటి | ఎ.ఐ.డి., చిత్రిక (AID,Chitrika) | చేనేత వస్త్రాల డిజైన్, చేనేత పరిశ్రమలో నేత కార్మికుల సహకార సంఘాల నిర్మాణం | samyuktha.gorrepati@gmail.com | 9000161161 |
| ఉమా శంకరి | రైతు స్వరాజ్య వేదిక,స్వదేశీ ట్రస్ట్ | చిత్తూరు జిల్లాలో సేంద్రీయ వ్యవసాయం, రైతుల | umanarendranath@yahoo.co.in | 9989798493 |

| | | | | |
|---|---|---|---|---|
| | ఎ.ఎ.పి. | సమస్యలపై సంఘటిత పరచడం, ఎ.ఎ.పి. ద్వారా ప్రత్యామ్నాయ రాజకీయాల పరిష్టత | | |
| తన్మయ్ సిద్దార్థ్ | | తల్లిదండ్రులతో వచ్చింది(కిరణ్ విస్సా, సంయుక్త),7 సం.ల పాప చేయగలిగే పనులన్నీ చేస్తుంది. | kiranvissa@gmail.com | 9701705743 |
| సరహ్ ఖాన్ (Sarah Khan) | ఇండిపెండెంట్ రిసెర్చర్ | మహిళా రైతుల - ఫుడ్ - కల్చర్ | sarahkhurshidkhan@gmail.com | 9818944432 |
| రమేశ్ ప్రభు | త్రీ వీల్స్ యునైటెడ్ ఇండియా సర్వీస్ లిమిటెడ్ | ఆటో రిక్షా డ్రైవరులు, వారి కుటుంబాలతో పని చేస్తారు. | ramesh@twu-india.com | 9663663747 |
| ఎం.ఎన్. దినేష్ కుమార్ | ఎర్త్ 360 ఇకో-వెంచర్స్ | ఎంట్రప్రెన్యూర్ (వర్తకం) | millets.dinesh@gmail.com | 9440870875 |
| జె.ఎస్.ఆర్.బి. కల్యాణి | ఎర్త్ 360 ఇకో-వెంచర్స్ | ట్రైనర్ | kalyani.homefood@gmail.com | 9492103426 |
| భరత్ మన్ టాటా (BharatMansata) | వన్ వాడి & ఎర్త్ కేర్ | ఇకో-రిజనరేషన్, రచన, సంపాదకత్వం, సహకారం | bharatmansata@yahoo.com | 9967371183 |
| ప్రవీణ్ సింగ్ | ఏదీ లేదు (None) | ప్రత్యామ్నాయల పరిశోధన | pravsing@gmail.com | 9999047896 |
| అతిషి మర్లెనా (AtishiMarlena) | ఎ.ఎ.పి. | సామాజిక కార్యకర్త | atishi@gmail.com | 9910883385 |
| అశోక్ హెగ్డే | | కన్సర్వేషన్ | ashokh@gmail.com | 9766195317 |
| కవిత కురుగంటి | ఆషా(ASHA) | పర్యావరణ అనుకూల సాగు(Ecological Farming)& సుస్థిర వ్యవసాయ జీవనో పాధులు | kavitha.kuruganti@gmail.com | 9393001550 |
| ఎస్. ఆర్. పరిమి | వికాస విద్యా వనం | స్కూల్ తో కలసి పని చేస్తున్నారు | parimi@gmail.com | 9490635346 |
| నందు పరిమి | వికాస విద్యా వనం | డైరెక్టర్, వికాస్ విద్యా | nandoo@gmail.com | 9490233744 |

| | | | | |
|---|---|---|---|---|
| | | వనం | | |
| డి. సురేష్ కుమార్ | ఇండిపెండెంట్ | పర్యావరణ చట్టం | deepalasuresh@gmail.com | 8801880573 |
| అద్సా ఫాతిమా (Adsa Fatima) | కుటుంబశ్రీ ఎన్.ఆర్.ఒ.(NRO) | ఎన్.ఆర్.ఎల్.ఎం.: మహిళా ఎస్.హెచ్.జి. & స్థానిక పరిపాలనా వ్యవస్థలతో సంబంధాలు – ప్రాజెక్టు డిజైనింగ్ అండ్ ఇంటర్వేన్సన్ | adsa1110@gmail.com | 8281770087 |
| లక్ష్మి గుణశేఖర్ | స్వరాజ్ విశ్వవిద్యాలయం | విద్యార్థిని | lakshmigunasekarc@gmail.com | 9962692254 |
| బాల చందర్ . ఎస్ | సహజ్ సాఫ్ట్ వేర్ సోల్యూషన్స్ | ఐ.టి. | bala1705@gmail.com | 9789063308 |
| సంగీతా శ్రీరామ్ | రి - స్టోర్ /రితంబరా (Ritambhara) | సామాజిక, రాజకీయ, సాంస్కృతిక మరియు జీవావరణ అంశాలను అధ్యాత్మిక & మానసిక భావజాలంతో అనుసంధానం | sriram.sangeetha@gmail.com | 94440-07649 |
| నవీన్ వాసుదేవన్ | రితంబరాసాధనా ఫారెస్ట్ | యోగా, పర్యావరణ పునరుద్ధరణ | naveenv@gmail.com | 9361389741 |
| అసీమ్ శ్రీవాత్సవ్ | ఇండిపెండెంట్ | ఎకలాజికల్ ఎకనామిస్ట్ | maybeaseem@gmail.com | 9818937564 |
| అన్మోల్ టికూ | | | maybeaseem@gmail.com | |
| అక్సెల్ హర్నైట్ – సీవర్స్ (AxelHarne it -Sievers) | హెన్ రిచ్ బోల్ ఫౌండేషన్, ఇండియా ఆఫీసు | గ్రీన్ పోలిటికల్ ఫౌండేషన్,సివిక్ ఎడ్యుకేషన్,డైలాగ్ & నెట్ వర్క్ | Axel.harneitsievers@gmail.com | 26160617 |
| ఎం. రామరాజు | సోంనీడ్(Somneed) | వాటర్ షెడ్ డెవలప్మెంట్ | mramaraju.rasur@gmail.com | 9440675544 |
| చెరువు బానూజ | రూరల్ ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ సొసైటి | సంఘు సేవ (Social Work) | redskadiri@gmail.com | 9440017188 |
| కె.జె. జోయ్ | సొసైటి ఫర్ ప్రమోటింగ్ | ప్రధానంగా పరిశోధన మరియు రచన.ప్రత్యామ్నాయల | joykjjoy2@gmail.com | 9422505473 |

| | | | | |
|---|---|---|---|---|
| | పార్టిసిపేటివ్ ఇకో-సిస్టమ్ మేనేజ్మెంట్ (SOPPECOM) | ప్రచారం & స్థాపన మరియు నీటికి సంబంధించి సృజనాత్మక ఆలోచనలు మరియు భవనాలు– స్థూలంగా సమగ్ర మరియు సుస్థిర వినియోగం, న్యాయబద్ద పంపిణీ, సహా భాగ నిర్వహణ, ప్రజాస్వామ్య పరిపాలన | | |
| వాల్టర్ మెండోజా | సి.ఇ.డి.(CED) | డాక్యుమెంటేషన్ | walter@doccentre.net | 8390109952 |
| వై.వి. మల్లారెడ్డి | ఎ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ | సుస్థిర వ్యవసాయం, వాటర్ షెడ్ డెవలప్మెంట్ క్లైమేట్ చేంజ్ మిటిగేషన్ | yvmallareddy@yahoo.co.in | 9849056555 |
| జాన్ డి సౌజా | సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ & డాక్యుమెంటేషన్ | డాక్యుమెంటేషన్ స్లో నాలెడ్జ్ | cedban@doccentre.net,john@doccentre.net | 9619741230 |
| సోమా కె.పి. | సీ.ఎ.డబ్ల్యూ . ఎల్. రైట్స్ – ఇండిపెండెంట్ రిసెర్చ్/ప్రాక్టీషనర్ | క్రియాశీలక పరిశోధన / లైంగిక సమానత్వం & న్యాయబద్దత కొరకు ప్రత్యామ్నాయాలు | somakp@gmail.com | 9811405539 |
| వి. క్రిష్టప్ప | రూరల్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటి | సంఘ సేవ (Social Work) | ridsgrl@gmail.com | 9440528626 |
| మనిష్ జైన్ | శిక్షాంతర్ | రాడికల్ ఎడ్యుకేషన్ (Radical education) | manish@swaraj.org | 0294-245-2425 |
| సవ్యసాచి దాస్ | వాసన్ (WASSAN) | పశ్చిక బయళ్లు, పశు పెంపకం, సుస్థిర వ్యవసాయం, జీవవైవిధ్యం | sabyasachidasindia@gmail.com | 9440804860 |
| వి.బి. చంద్రశేఖరన్ చట్టి | మహాత్మా గాంధీ ఆశ్రమం | మిత వ్యయంతో జీవనా విధానం,పోలవరం సమస్యకు సానుభూతి & సానుకూల | verivaan2049@yahoo.com & antarbharatid2010@gmail.com | 9490109328 |

| | | | | |
|---|---|---|---|---|
| | | సంప్రదింపులద్వారా శాంతియుత పరిష్కారం | | |
| కె. రాములమ్మ | గిరిజన ప్రజల సంఘం | వృద్ధులు & శాంతి(Grand Parents and Peace) | gps.koyathor2014@gmail.com | 9494317781 |
| మీనల్ తత్పతి (MeenalTatpati) | కల్పవృక్ష | సభ్యులు | meenaltatpati@gmail.com | 9423505637 |
| ఆశిష్ కొఠారి | కల్పవృక్ష | సభ్యులు | chikikothari@gmail.com | 9423505637 |
| నెడ్ డొస్తాలర్ (NedDostaler) | | మానవ శాస్త్రం (Anthropology) | ned.dostaler@gmail.com | 9884283797 |
| వికాస్ అరోరా | సాదేడ్/SADED | థింక్ టాంక్/Think Tank | vikasnetwork.india@gmail.com | 9818795530 |
| సిద్ధూ అనుపోజు | ఎర్త్ 360 ఇకో-వెంచర్స్ (ప్రై) లిమిటెడ్ | చిరు ధాన్యాల ప్రచారం | sidhu.anupoju@gmail.com | 8885578578 |
| రాజు గరగ | ఎర్త్ 360 ఇకో-వెంచర్స్ (ప్రై) లిమిటెడ్ | చిరు ధాన్యాల ప్రచారం | rajskvt@gmail.com | 7842658288 |
| శ్రీస్వర్ణన్ రాజు | డి.డి.ఎస్./DDS | ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ | milletindia@gmail.com | 8332862900 |
| సెహర్ కులశ్రేష్ట | డెవలప్మెంట్ ఆల్టర్నేటివ్ | పరిశోధన | skulshreshtha1@devalt.org | [redacted] |
| అన్న బ్రిజ్బల (AnnaBrijbala) | ఆర్గానిక్ ఇండియా | మార్కెటింగ్ & పరిశోధన | brijbala@organicindia.com | 9600675238 |
| శ్వేత డగా (Sweta Daga) | శిక్షాంతర్ | | swetadaga@gmail.com | 8884038084 |
| నిమేష్ వెడ్ | ఫ్రీలాన్స్ కన్సర్వేషన్ | | nimesh.ved@gmail.com | 8978279595 |
| నళిని శేఖర్ | హసిరు దళ (Hasiru Dala) | చెత్త సేకరణదారులకు గ్రీన్ జాబ్స్ సృష్టించడం | nalini.hasirudala@gmail.com | 7829777737 |
| స్టాన్ | ఎకార్డ్(Accord) | నీలగిరిలో ఆదివాసిలతో పని చేస్తున్నారు | stan@justchangeindia.com | 9443704495 |
| కుమారన్ | ఎకార్డ్ | నీలగిరిలో ఆదివాసిలతో పని చేస్తున్నారు | accordgudalur@gmail.com | 9442774398 |

| | | | | |
|---|---|---|---|---|
| కరుణాకరన్ | ఎకార్డ్ | నీలగిరిలో ఆదివాసిలతో పని చేస్తున్నారు | | 9486860384 |
| శ్రీధరన్ | ఎకార్డ్ | నీలగిరిలో ఆదివాసిలతో పని చేస్తున్నారు | | 9486383647 |
| వేలన్ | ఎకార్డ్ | నీలగిరిలో ఆదివాసిలతో పని చేస్తున్నారు | | 7598569049 |
| మరిగన్ | ఎకార్డ్ | నీలగిరిలో ఆదివాసిలతో పని చేస్తున్నారు | | |
| సురేష్ | ఎకార్డ్ | నీలగిరిలో ఆదివాసిలతో పని చేస్తున్నారు | | |
| సుబ్రహ్మణ్యం కె.టి. | ఎకార్డ్ | నీలగిరిలో ఆదివాసిలతో పని చేస్తున్నారు | | 9442284893 |
| శ్రీ కిష్టయ్య | డి.డి.ఎస్./DDS | ఆహార స్వావలంబన & కమ్యూనిటీ మీడియా ట్రస్ట్ | | |
| శ్రీమతి కమలమ్మ | డి.డి.ఎస్./DDS | ఆహార స్వావలంబన & కమ్యూనిటీ మీడియా ట్రస్ట్ | | |
| శ్రీమతి సుశీలమ్మ | డి.డి.ఎస్./DDS | ఆహార స్వావలంబన & కమ్యూనిటీ మీడియా ట్రస్ట్ | | |
| శ్రీమతి నరసమ్మ | డి.డి.ఎస్./DDS | ఆహార స్వావలంబన & కమ్యూనిటీ మీడియా ట్రస్ట్ | | |
| శ్రీమతి లక్ష్మమ్మ | డి.డి.ఎస్./DDS | ఆహార స్వావలంబన & కమ్యూనిటీ మీడియా ట్రస్ట్ | | |
| సుజన్నె/Suzanne | ఆర్గానిక్ ఇండియా | | | |
| రాజన్ | సి.ఇ.డి.(CED) | డాక్యుమెంటేషన్ఆఫ్ వి.ఎస్. | | |
| అవినయ్ | సి.ఇ.డి.(CED) | డాక్యుమెంటేషన్ఆఫ్ వి.ఎస్. | | |
| షిబీ జోస్ | కుటుంబశ్రీ | | shibialooparamban@gmail.com | |
| రేఖా వి.ఆర్. | కుటుంబశ్రీ | | | |
| ఎన్. ప్రదీప్ | ఆదరణ గ్రూప్ | | | 7396120999 |
| ఎన్. రామకృష్ణ | ఆదరణ గ్రూప్ | | | 9811405539 |
| వి.వి.రామకృష్ణ | ఆదరణ గ్రూప్ | | | 9440496823 |

| | | | | |
|---|---|---|---|---|
| బి. శ్రీరామచంద్ర | నిస్వార్థ్ | | | 9949604558 |
| సరస్వతి | తింబక్టు కలెక్టివ్ | | | |
| టి. వెంకట్ | నిస్వార్థ్ | | | 9963498250 |
| శ్రీనివాసులు | నిస్వార్థ్ | | | |
| హొబులేష్ | నిస్వార్థ్ | | | |
| పి. జయా రమేష్ | నిస్వార్థ్ | | | 9491154366 |
| బి. శ్రీనివాసన్ | నిస్వార్థ్ | | | 8520881653 |
| రాజేశ్ | నిస్వార్థ్ | | | |
| బి. చంద్ర | టింబక్టు కలెక్టివ్ | | | 9642573131 |
| పి. చాంద్ భాషా | టింబక్టు కలెక్టివ్ | | | 9704589556 |
| జహీదా సుల్తానా | టింబక్టు కలెక్టివ్ | | | 8790184743 |
| డి సౌజా ఎ. | టింబక్టు కలెక్టివ్ | | | 9701956740 |
| జి. నాగరాజు | టింబక్టు కలెక్టివ్ | | | 9866721905 |
| ఆర్. నాగేశ్ | టింబక్టు కలెక్టివ్ | | | 7799595662 |
| శిలాజిత్ సేన్ గుప్తా | టింబక్టు కలెక్టివ్ | | | 8790684241 |
| తారా ఎస్. | ఇండిపెండెంట్ | | | 9620126520 |
| కె. మోహన్ కుమార్ | | | | 9490406339 |
| నారాయణ శర్మ | కొత్తపల్లి | | | 9490180695 |
| యు. సుబ్బరాజు | కొత్తపల్లి | | | 9885580545 |
| సమద్రిత దాస్ | టింబక్టుకలెక్టివ్ | | | 955005896 |
| చంద్రమ్మ | డి.డి.ఎస్./DDS | | | 8332862900 |
| శ్రీదేవి | ఎ.పి.ఎఫ్./APF | | | 9676383431 |
| నేహా కొఠారి | | | | 9819722236 |
| సుజాత ఆర్. | దానా/Daana | | | 917788220 |
| ఎ. ఫర్హాన్ | దానా/Daana | | | 9849026029 |
| మనోజ్ ప్రధాన్ | సి.పి.ఎస్.డబ్ల్యూ. | | | 8018811983 |
| డా. జె. ప్రేమ్ చంద్ | వాయిస్/VOICE | | | 9848484110 |
| ఎస్. కుళ్లయ్ స్వామి | సెరా/CERA | | | 9246477103 |
| రాము | టింబక్టు కలెక్టివ్ | | | |

| | | | | |
|---|---|---|---|---|
| మురిగేష్ | టింబక్టు కలెక్టివ్ | | | |
| వినీత్ | టింబక్టు కలెక్టివ్ | | | |
| సి.కె. గంగూలీ | టింబక్టు కలెక్టివ్ | | | 9440686837 |
| పరతాన | టింబక్టు కలెక్టివ్ | | | |
| డి.ఎస్. మస్తాన్ వలి | టింబక్టు కలెక్టివ్ | | | 8790751846 |
| ఎం. రమేష్ కుమార్ | టింబక్టుకలెక్టివ్ | | | 9440575902 |
| బి. ముత్యాలమ్మ | టింబక్టు కలెక్టివ్ | | | 9491363346 |
| కె. నిమ్మయ్య | పీస్/PEACE | | | 9848135479 |
| రాధా కె. | గ్రౌండ్ జీరో + (Ground Zero+) | | | 8975977091 |
| మొల్లి (మనీషా) | Adavi Trust | | | 7259774548 |
| మేరీ మర్సెల్ (Mari Marcel Thekaekara) | ఎకార్డ్/ACCORD | | | 9443063278 |
| మేరీ వట్టమత్త | టింబక్టు కలెక్టివ్ | | | 9441417444 |
| ఇ. అంజనప్ప | టింబక్టు కలెక్టివ్ | | | 9491507166 |
| డి. రమేష్ | టింబక్టు కలెక్టివ్ | | | 9441459343 |
| యు. రవి | టింబక్టుకలెక్టివ్ | | | 9000446414 |
| బి. అక్కులప్ప | టింబక్టు కలెక్టివ్ | | | |
| సన్నపయ్య | టింబక్టు కలెక్టివ్ | | | |
| మజ్జి థామస్ | త్రీ వీల్స్ యునైటెడ్ ఇండియా | | | |
| సెడ్రిక్ | త్రీ వీల్స్ యునైటెడ్ ఇండియా | | | 9980362560 |
| కె. మోహన్ | | | | 9490406339 |

**తెలుగు అనువాదం: ఎల్.మల్లిక్, లయ.**